10

# ఈ లోకంనుండి

## 2 కొరింథీయులకు 12:1-12

"... నా బలహీనతయందే గాక వేరువిధముగా అతిశయింపను" (12:5).

సహజంగా అందరికీ ఉన్న అభిప్రాయం ప్రకారం ఒక మంచి క్రైస్తవ జీవిత చిహ్నామేమంటే "ఈ లోకానికి వేరైన" అనుభవం కలిగియుండడం అని. ఈలాంటి అనుభవం ఒక శ్రేష్ఠమైన శిష్యత్వానికి గల చిహ్నం అని వివరించబడింది, ఒక కొలబద్దగా నిర్ణయించబడింది. "ఈ లోకానికి వేరైనదిగా" అన్న అనుభవాన్ని ఒకరికొకరు పోల్చి చూచుకొంటూ ఒక శ్రేష్ఠమైన క్రైస్తవ జీవితాన్ని లోకానికి కనబరచడానికి ప్రయత్నించుచున్నారు. ఒక మతపరమైన ఆచారమైన సంభాషణ ఎలా వుంటుందంటే నేను ప్రార్థించగా దేవుని జవాబువలె నాకు ఒక ఉద్యోగం దొరికింది, యిక దేవుని సన్నిధివున్నదనడానికి అంతకంటె నిదర్శనమెందుకు. ఇంకో విధానంగా చూస్తే, ఉప్పొంగి, ఉత్సాహ ప్రేరణ శక్తిలా "వూగిపోవడం" ఒక క్రైస్తవ జీవితానికి పరీక్షలాంటిది. ప్రతి ఆరాధనా సమయానికి అన్వయించుకొనుటకు ఒక పరీక్షలాంటిదై యుంది. అది "ఈ లోకంనుండి వచ్చినదా"?

ఈ మన విశ్వాస నిజాయితీ పరీక్ష మన ప్రశ్నలు క్రొత్త నిబంధన కనుబంధమైనవని జ్ఞాపకం చేస్తుంది. ఇలాంటి ప్రశ్నలే కొరింథీ సంఘస్తులు వేశారు. 2 కొరింథీయుల పత్రిక పౌలు వ్రాసేటప్పుడు తాను నిశ్చయంగా క్రీస్తువాడనని అంటున్నాడు (10:7), క్రీస్తు పరిచారకుడను (11:23) అంటూ ప్రశ్నల నెదుర్కొంటున్నారు. కొందరతన్ని దేనికి కొరగానివానిగా భావించి అతను నిజంగా క్రీస్తువాడా అన్నదానికి "రుజువు" అనగా అసలు క్రీస్తు అతనియందుండి పలుకుతున్నాడా అన్న ప్రశ్నవేశారు (13:3). అతనంతగా ఆకర్షించే బోధకుడు కాకపోవడంవల్ల బహుశా అతను ఆత్మీయుడు కాదేమో అని తలంచారు కూడ. అతను గనుక ఆత్మలో నింపబడినవాడైనట్లయితే, ఒక గొప్ప "అపొస్తలుని చిహ్నాన్ని" అతను కలిగియుండేవాడు కదా అని అనుకున్నారు (పోల్చు 12:11, 12 చూడు) ఆ చిహ్నామే అతనియొక్క ఔన్నత్యాన్ని గురించి చాటేది.

"శ్రేష్ఠులైన అపొస్తలులు" అనబడినవారు అలా పిలువబడినవారు అసలు ఈ పౌలు వాస్తవంగా క్రీస్తు యొక్క గొప్ప సేవకుడా అని కూడ అడగకపోలేదు (12:11). పౌలు వ్యతిరేకులు అతనితో "పోల్చుకుంటూ" అతనితో "సరితూచుకొంటూ" వాగ్వాదం చేయడంవల్ల అసలు క్రీస్తుకు ఈ పౌలు "నిజమైన అపొస్తలుడేనా" అని కూడ అనుకోక తప్పలేదు (10:12). నేను కూడ "ఒక నిజమైన అపొస్తలునిగా" గొప్ప కార్యాలు చేశాను అని చెప్పుకోవడం చూస్తే అతను ఆ విషయంలో వాస్తవంగా వాదిస్తున్నట్లు గ్రహించగలం. ఇతరులు తాము చేసిన అద్భుతకార్యాల గురించి, "చిహ్నాలను" గురించి అతిశయపడుతూ పౌలుతో తమ

అనుభవాన్ని పెట్టుకుంటున్నారు. అనేకులైన వారి అనుభవాలు "లోకంలోనుండి వచ్చినవే." 5:13లో పౌలు అన్న రీతిగా "వెఱ్ఱివారమైతిమా" (ఎస్‌సెట్‌మెన్స్ *exestemen*), అనడం అనేది అక్షరార్థంగా "పరవశుడైన" అని అర్థం. కొందరికి అసలుసిసలైన వాస్తవాలు కనుక్కోవడం ఎంతో గూఢార్థంగావున్నప్పటికి అదంతా ఏదో భావోద్రేకాలవలననే అని అంటారు. ఈ "చిహ్నాలన్ని" ఒకనికి దేవుని ఆత్మవున్నదని ఋజువు చేస్తున్నాయి.

## మూడవ ఆకాశమునకు కొనిపోబడెను (12:1-6)

ఈ విధంగా, క్షణికమైన, భావోద్రేకమైన రీతిగా యితరుల ఆత్మీయతను పరీక్షించే వారి ప్రతినిధులు ఈ రోజున మనమధ్య కూడవున్నారండోయ్. మనం కూడ అడగడానికి మనలను వాళ్ళు పురమాయిస్తున్నారు. క్రైస్తవ జీవితంలో "బైట ప్రపంచ" అనుభవం ఎంతవరకున్నది? అని. ఇది మన శ్రేష్ఠతను పరీక్షించే విధానమని మనం అనుకోవాలా? (లేక) యిది భావోద్రేకమైన అనుభవం దీనికి క్రైస్తవ జీవితంలో స్థానం లేదు అని అనుకోవాలా? ఈ సందర్భంగా పౌలు యిస్తున్న జవాబు మనకు సహాయం చేస్తుంది.

12 అధ్యాయం 1-6 వరకు చూస్తే పౌలు ఎప్పుడూ వ్రాసిన విధంగా లేదు, కొంత విభిన్నంగా ఉంది. ఈలాంటి అనుభవాన్ని గూర్చి తన పత్రికల్లో ఎక్కడా వ్రాయలేదు. మరి ఈ అసందర్భ విషయాలు అతను ఎందుకు వ్రాశాడో అన్నదానికి ఖచ్చితంగా ఒకే కారణం వుంది: ఈ అనుభవాన్ని పౌలు ఎందుకు వ్రాయవలసి వచ్చిందంటే యితరులు అతని పైకి తెచ్చిన వత్తిడి వల్లనే ప్రస్తావించవలసి వచ్చింది. "అతిశయపడటం దగదుగాని" (12:1) అని వ్రాయడం యిలాంటి విషయాలు చెప్పుకోవడం వృథా అన్నట్లున్నాడు. "మీరే నన్ను బలవంతము చేసితిరి," అంటున్నాడు (12:11). అలా అతిశయపడడం ఒట్టి అవివేకం వెఱ్ఱితనం (11:16, 17, 21), యిలాంటి పరిస్థితుల్లో కొంత అవసరమేమో (12:1), అవతలవాళ్ళు గనుక ఈ అంశాన్ని గూర్చి వాపోయినట్లయితే, అతన్ని వత్తిడి చేయక పోతే పౌలు తన ఈ వ్యక్తిగత అనుభవాన్ని గురించి చెప్పి ఉండేవాడు కాడు. "ప్రభువు దర్శనమును గూర్చియు ప్రత్యక్షతలను గూర్చియు" అనే అంశాన్ని మాట్లాడడం అనేది అతని విమర్శకుల యొక్క అతిశయాలకు, తన అతిశయ కారణాలను పోల్చడానికే.

12:1-10 భాగం పౌలు పత్రికల్లో ఒక ప్రత్యేకమైన విభాగం. ఈ అనుభవాన్ని విన్నవాళ్ళు ఎంతో ఆశ్చర్యపోయారు. ఎందుకంటె, పౌలు ఎన్నడూ "ఈ లోక అనుభవాన్ని" త్రోసిపుచ్చినవాడు కాడు. "ప్రభువు దర్శనములు మరియు ప్రత్యక్షతలను" ఉన్నాయి (12:1). ఇలాంటి అచ్చెరవు కలిగించే దర్శన విధానమైన అనుభవం, పౌలు జీవితంలో అతను మార్పుపొందిన అనుభవం, దమస్కు మార్గంలో పొందిన దర్శనం అతడు చెప్పడం ద్వారా స్పష్టమగుచున్నది (అపొస్తలుల కార్యములు 26:19). అది ఒక గొప్ప ప్రత్యక్షత కూడ (గలతీయులకు 1:12). కాని పౌలుకుగల అతిగొప్ప అనుభవాలు ఈ మార్పిడి దగ్గర ఆగిపోలేదు. "ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున" (12:7), దాని విషయమైన వివరాలు అపొస్తలుల కార్యములో (9:12; 16:19; 18:9-11) తెలియబడియున్నాయి. ఈ అంశము మనకు 1 కొరింథీ 14:18ని గ్రహింపుకు తీసుకొనివస్తుంది, "నేను మీ యందరికంటె ఎక్కువగా భాషలతో మాటలాడుచున్నాను" అందుకు దేవునికి స్తోత్రం. "వెఱ్ఱివాడవటం" అనేదాని ఉద్దేశం పౌలుకు బాగా తెలుసు (5:13). అది క్రీస్తు నిమిత్తమే తనకు ఉందని ఆత్మీయ

విషయాలపట్ల పౌలు యొక్క విమర్శకులకు ఎలాంటి లోతైన అనుభవం లేదు.

ఈలాంటి క్షణాలు కూడ పౌలుకు ఎంతో ప్రాముఖ్యమైనవి అని చెప్పడంలో వెనుకంజ వేయనవసరం లేదు. వాస్తవానికి, పౌలు తాను మర్చిపోలేని ఒక దర్శనం గురించి గుర్తుచేసుకుంటున్నాడు. ఈ సంఘటన తాను 2 కొరింథీ పత్రిక వ్రాయడానికి ముందు పద్నాలుగు సంవత్సరాల క్రితం జరిగింది (క్రీ.శ. 42). ఈ లోక విషయాలకు "విభిన్నమైన" విషయాన్ని పౌలు ప్రస్తావించుచున్నాడు. అతడు "మూడవ ఆకాశమునకు కొనిపోబడెను" "పరదైసులోనికి కొనిపోబడెను" (12:2, 3). ఈ అనుభవాలగురించి మనం ఆలోచిస్తుంటే మనకు హనోకు గుర్తుకొస్తాడు (ఆదికాండము 5:24) మరియు ఏలీయా (2 రాజులు 2:11) కూడ గుర్తుకొస్తాడు. ఇక్కడ "పైకి ఎత్తబడటం" (*harpzao*) అని అంటారు. దీన్ని బట్టి చూస్తే పౌలు తన పూర్తి అనుభవాన్ని అతడు ప్రవేశపెట్టలేదు. ఇలాంటి గ్రహింపుకు మించిన అనుభవాలు పౌలుకు సహజమైనవే. 2 కొరింథీలో వాటి "సమృద్ధిని" పౌలు ప్రస్తావిస్తున్నాడు. ఈ సమృద్ధి అనే దాన్ని సాధించడానికేలాంటి చిటుకు, మెళకువలు వాడనవసరం లేదు, లేదా ఏర్పాట్లు చేయనవసరం లేదు లేదా పౌలు తన శక్తివంతమైన సలహాలు యివ్వనవసరం లేదు. ఈ మాటకు అసలైన అర్థం "పుణికిపుచ్చుకోవడం" లేదా "ఎత్తికొని పోవడం" అని. "ఈ లోకానికి అతీతమైందేదో" ఒక అనుభవాన్ని దేవుడు తనకు ప్రసాదించాడనడంలో పౌలుకు ఎలాంటి సందేహం లేదు.

పౌలుకు ఎక్కువగా గుర్తున్నదేమంటే, తాను "వచింప శక్యముగాని" మాటలు వినడం, అంటే ఆ మాటలు ఆ మనుష్యులు పలుక కూడని మాటలు" వినడం (12:4). అసలు ఏ మనుష్యుడు చెప్పనశక్యమైన సన్నివేశాన్ని పౌలు చూశాడు. గతంలో ఒకసారి పౌలు అన్నట్టువంటి "దేవ దూతల భాషలు" అనే విషయం గుర్తొస్తుంది (1 కొరింథీయులకు 13:1) మరియు 1 కొరింథీయులకు 12–14లోని ఆత్మ సంబంధమైన వరాలు గుర్తుకొస్తున్నాయి. "కంటితోచూడని, చెవితో విననివాటిని గురించి కూడ చెప్పాడు" (1 కొరింథీయులకు 2:9). ఈ విషయాన్ని పరిశుద్ధాత్మ దేవుని ద్వారా మాత్రమే విశదీకరించబడతాయి. ఆ ఆత్మ దేవుని సంగతులను గ్రహించడానికి మనకు సాధ్యం చేస్తాడు (1 కొరింథీయులకు 2:11, 12). మానవుల భాషకు అతీతమైనవిగా కొన్ని మాటలున్నాయి. పౌలు అనేక దర్శనాలు, ప్రత్యక్షతల అనుభవాలు కలిగియున్నాడు గాని, దాంట్లో ఒక్కటి మాత్రం మర్చిపోయేదిగా లేదు. పౌలు యొక్క క్రైస్తవ పరిచర్య చెప్పశక్యముగాని ఆనందానుభావాల క్షణాలతో సమ్మిళితమైవుంది. తన ప్రత్యర్థుల విమర్శకులు ఎలాంటి అనుభవాలున్నాయంటున్నారు దానికి మించిన అనుభవాలు తనకూ వున్నాయంటున్నాడు.

ఎవరైన యిలాంటి గొప్ప ఆశ్చర్యమైన అనుభవాలు కల్గియుంటే వాటిని పూర్తి వివరాలతో వివరణాత్మకంగా చెప్పుమని వారిని మనం కోరతాం, లేదా వారు గనుక దానిగురించి ఒక సత్ గ్రంథమే వ్రాసినా మనమేం ఆశ్చర్యపడం కూడ. అది ఎలావుంటుంది? ఎంతకాలం నిలుస్తుంది. అయితే యిలాంటి ఆకర్షణ పౌలుగారి వివరణలో కనబడడం లేదు. అతను గతంలోకెళ్ళి తన శరీర అనుభవాలు అప్పుడెలావున్నాయో గుర్తుచేసికోడానికి యిష్టపడడం లేదు. ("శరీరంతో కొనిపోబడెనో, శరీరం లేక కొనిపోబడెనో నాకు తెలియదు" అంటున్నాడు.) అతనికి తెలిసిందెల్లా దేవుడే తనను "కొనిపోయెను" అని మాత్రం తెలుసు. తాను సాధించిన గొప్ప విషయాలను గూర్చి గొప్పలు చెప్పుకోవాలనుకొంటూ ఆ విషయాలన్ని

ఒక చోట వ్రాసిపెట్టుకున్న చిట్టా పౌలు దగ్గర లేదు. తన బాప్తిస్మం గురించి ఏవిధంగా వివరాలు వ్రాసిపెట్టుకోలేదో (1 కొరింథీయులకు 1:16), అదేవిధంగా తన దర్శనాలను గురించి, తనకు లభించిన ప్రత్యక్షతలను గురించి పౌలు దగ్గర వ్రాసిపెట్టుకున్న రికార్డులేమి లేవు.

తన ఆత్మీయ విజయాల గురించి చెప్పుకోడానికి అనుచితంగా, అయిష్టంగా స్పందిస్తాడు పౌలు, అందుచేత "క్రీస్తులో ఉన్న ఒక వ్యక్తిని" గురించి మాట్లాడుచున్నాను అంటాడు (12:2), "ఆ మనిషి" అని అంటాడు (12:3). "ఆ మనిషి" అనబడేవారు ఎవరోకాదు ముమ్మాటికి పౌలే అని 12:7 స్పష్టం చేస్తుంది. ఈ గొప్ప విషయాలు తనవేనని పౌలు భావించడం లేదు. లేదా "ఈ లోకానికి విభిన్నంగా" తనేది సాధించాడో వాటిని బాగా గుర్తుచేసుకోవాలనేది అతని అభిష్టంకాదు. అందుచేత "ఎవరైనా అతిశయిస్తే ప్రభువునందే అతిశయించవలెను" 10:17లో పౌలు అన్నట్టు. ఇక్కడ అలాంటి దర్శనాలు ప్రత్యక్షతలు పొందడానికి పౌలు దగ్గర ఏ మంత్ర శక్తులు బలాబలాలు లేవు. అంతా కేవలం క్రీస్తుతో అతనికున్న అనుబంధమే. అయినా తనెన్నడు అతిశయించలేదు, అతిశయించాలి అనుకోలేదు. కేవలం అతని విమర్శకులవల్ల ఈ విధంగా ఈ అంశం గురించి ప్రస్తావించవలసి వచ్చింది. అనుభవాలను గురించి "మాట్లాడడానికి ఒక మనిషి అనుమతించబడలేదు" అనేదానిని తాను కూడా ఒక శిష్యుడేనని లోకం తెలుసుకోవాలంటూ ఈ ఋజువులు కనబర్చుకోలేదు అని పౌలు పోల్చుతున్నాడు.

ఎంతోలోతైన ఆత్మీయ అనుభవాలను మానసిక ఉద్రేకపూరిత సంఘటనలను పౌలెప్పుడు త్రోసివేయలేదు, కాదనలేదు. పౌలు ఉద్దేశమేమంటే, ఒకరిలావున్నా ప్రత్యేకతను, సాధించిన విజయాలను అందరిముందు వేడుకగా ప్రదర్శించకూడదు అనే ఎప్పుడూ సలహాయిస్తుంటారు. అలాంటి అనుభవాలను పరిశోధించి, పోల్చి చూసుకోడం సరియైనది కాదు. "మేము వెఱ్ఱివారమైతిమా దేవుని నిమిత్తమే ..." అంటున్నాడు (5:13). ఆ అనుభవ క్షణాలన్ని తనకు తన దేవునికి మధ్య మాత్రమే సమాజమునకు కాదు. ఆది క్రైస్తవులు భాషలు మాట్లాడినప్పుడు కేవలం దేవునితోనే మాట్లాడినారు (1 కొరింథీయులకు 14:2). తాను కూడ భాషలతో మాట్లాడినాడు గాని, అది కేవలం తనకు దేవునికి మధ్యమాత్రమే (1 కొరింథీయులకు 14:18). సంఘమంతటి ఎదుట ఏదో నాల్గైదు తెలివగల మాటలు మాట్లాడుదామనుకున్నాడు గాని తన ఆత్మీయ అనుభవాలను బహిరంగంగా గొప్పలు చెప్పుకోవాలని కాదు (1 కొరింథీయులకు 14:19).

"పైకి కొనిపోబడడం" ఒక అనుభవమేగాని అతడు దాన్ని కొండంతలుగా చేసి పౌలు జీవితంలో తన అపొస్తలత్వాన్ని కాపాడుకోడానికి "రుజువుగా" చూపించుకోవడం లేదు. అతని విమర్శకులు సైతం అతనిలోని "అపొస్తలుని యొక్క చిహ్నాలను" కాదనలేకపోయారు (12:12). పౌలు వారి "చిహ్నాలను" సరిపోల్చటానికి యిష్టపడ్డాడు, కాని వాటిని అతని అర్హతకు రుజువులుగా యివ్వడం లేదు. పౌలుకూడ "ఫలాని వ్యక్తిని బట్టి నేను అతిశయపడుచున్నాను గాని నాకు నేనుగా అతిశయ పడడం లేదు నా అతిశయం నా బలహీనతలలోనే" (12:5) అని అంటున్నాడు. వాస్తవానికి "లోకంనుండి" వచ్చిన అనుభవం అనేది గొప్ప మోసకరం (పోల్చు 12:6). అలాంటి ఋజువులు కనబర్చుకోవాలని తపన పడేవారు తమను తాము మోసపరచుకొంటారు యితరులను మోసపర్చుతారు (11:13-15). "ఈ లోకంనుండి" వచ్చిన అనుభవాలను కనపర్చేవారు అనేకులు లేకపోలేదు. ఏదైనా సరే శిష్యత్వాన్ని ఖరారు

చేసుకోవాలంటూ ఋజువులు కనబర్చకోవడం నమ్మదగిన విషయం కాదు.

ఎవరైనాసరే "మితిమీరిన ప్రత్యక్షతలున్న గొప్పతనం" వున్నట్లు చెప్పుకున్నట్లయితే అతనికి యింకా యింకా అనేవే యితర కథలుకూడ చెప్పుకోవడానికి అడ్డం లేదని గ్రహించాలి. కథలు చెప్పుకొని సంబరపడిపోయేవారు కోకొల్లలు. కొరింథీయుల కళ్ళముందు ఉన్న ప్రత్యక్ష రుజువులను బట్టి పరీక్షింపబడాలని కోరుకొంటున్నాడు (పోల్చు 10:7; 11:6) గనుక ఇలాంటి కథలనుండి పౌలు దూరంగా ఉన్నాడు (12:6). పౌలు యొక్క అపొస్తలత్వము ఏదో క్షణికమైన మానసిక ఆనందంగా ఋజువుపర్చబడలేదు గాని దానికి అసలు సిసలైన ఋజువు అతడు వ్రాసి సిద్ధపరచిన రికార్డు మాత్రమే. గొప్ప విమర్శకు గురైన అతని బలహీనత, అనేక జీవితాలను ప్రభావితం చేస్తూ మార్చడానికెంతో సహాయపడింది. సువార్తను నమ్మిన స్థలంలో సంఘం ఏర్పడింది. దేవుడు పని చేస్తున్నాడు. మన అసలైన శిష్యత్వానికి ముఖ్యమైనదేమంటే, ప్రజలు మనలో చూచి మన గురించినదే – అంటే మనకు యితరుల పట్లవున్న భారము, బాధ్యత, యితరులకోసం మనలను మనం ఎంతగా తగ్గించుకున్నాం అనేదే. సంఘ పరిచర్యలో మన సమర్పణా పరిచర్య ఎలావుందో అది పదిమందికి కనిపించినప్పుడు మన శిష్యత్వపు అసలైన పరీక్షలో ఉన్నాం. మరికొందరి సేవ ఎలావుంటుందంటే సేవలోగొప్ప అనుభూతులను పొందాలంటూ ఆరాటంతో, ఆర్భాటంతో సేవలో నిమగ్నమైనవారు కేవలం వారి ఆనందం వారిదే గాని అవతలవాళ్ళ అక్కరలేంటో కూడ గమనించలేని సేవలో విఫలమైపోతున్నారు.

ఏదెలావున్నా పౌలు అతని ప్రత్యర్థులు నిమగ్నమై చేసిన సేవా ఆర్భాటం, ఆసక్తి ఈ రోజుల్లో ఎందుకో మనల్లో కనిపించడంలేదు. ఎవరైనా కూడ ఆలాంటి గొప్ప అనుభవాలను పంచుకున్న ఋజువు తమదనిపించడం లేదు. ఏదిఎలావున్నా ఈ రోజుల్లో మనకు అదే ప్రశ్నలు ఎదురౌతున్నాయి. మనం "శిఖరాగ్ర అనుభవం" కావాలంటూ చివరకు అసలైన సామాన్య సేవ కూడ చేయలేక విఫలమై పోయున్నాం. మన క్రైస్తవ జీవితంలో అనుభూతులకు ఎలాంటి స్థానం ఉందని మనం అడుగుతాం. మన ఆరాధనల్లో ఏదో పై పై పూత అనుభవాలు కలగడంలో ఉద్వేగపడుతున్నారెంతోమంది. కొందరైతే మతపరమైన సమస్త అనుభవాలను భావావేశాలకు పరీక్షగాను మరియు అది "ఈ లోకానుభవంనుండి" కలిగినదై ఉండాలని కోరుతుంటారు. ఈ ప్రశ్నకు పౌలు యిచ్చు జవాబు సరిపోతుంది. శిఖరాగ్ర అనుభూతులు అనుభవాలకు సమయం కావాలిగాని యిక అదే క్రైస్తవ్యానికి చివరి పరీక్ష కాదు అంటూ జవాబిస్తున్నాడు పౌలు. కొన్నిసార్లు మన ఉద్రేకాలు మనలను తప్పక మోసం చేస్తాయి. కాని పౌలులాంటి సేవా పరిచర్య కొనసాగుతున్నకొద్ది, మనమెప్పుడూ మోసపోము సుమా!

## మరో అనుభవం: శక్తి మరియు బలహీనత (12:7-10)

దేవుని శక్తి, సన్నిధి మనలో ఉన్నదనడానికి మరియు మనయొక్క శ్రేష్ఠమైన శిష్యరికం అన్నదానికి "ఋజువులేమంటే" ఆయనకు మనం చేసిన ప్రార్థనలు జవాబు పొందియున్నవి అనడమేనని కొందరంటారు. మనకు మన మతం ఏంచేసిందో కళ్ళకు కనబడేవిగా తెలపడమేనని మరికొందరు సూచిస్తున్నారు. ప్రార్థనలకు వచ్చిన జవాబులను తరుచుగా చెప్పుతుంటాం. మన ప్రార్థనలకు జవాబుగా దేవుడు మన ఆర్థికపరమైన విజయానికి, మన మనసుకు శాంతి సమాధానాలు, శరీరానికి చక్కని ఆయురారోగ్యాలు ప్రసాదించడానికైన ద్వారాన్ని తెరుస్తాడని కూడ చెప్పుతాం. వాస్తవానికి, కొన్ని సందర్భాలలో వారి విశ్వాసము

యొక్క నిజాయితీని రుజుపరచుకొనుటకు ఫలితాలను పోల్చారు.

దేవుడు మన ప్రార్థనను ఆలకిస్తు జవాబులనుగ్రహించుచున్నాడన్న విషయాన్ని ఏ క్రైస్తవుడు కాదనలేడు. కాని మనం ప్రార్థనను ఏదో ఒక వల్లించే మంత్రంగా దండకంగాను, మన యిష్టా యిష్టాలు తీర్చేదిగా ఉందంటూ తప్పుగా అర్థం చేసుకునే అవకాశముంది. ఇదంతా ఎందుకు పౌలుగారి విమర్శకులు, ప్రత్యర్థులు కూడ వారివారి శిఖరాగ్ర అనుభవాలు అనేవాటిని గూర్చి అతిశయిస్తూ ఈ ప్రార్థనా ఫలితాలను గూర్చి కూడ గొప్పలు చెప్పుకొన్నారు. వాళ్ళు దేన్ని గురించి గొప్పలు చెప్పుకుంటున్నారో గాని, పౌలు తన ప్రార్థనా జీవితం వారి అతిశయాలను ఎదుర్కునే శక్తిని తనకు ప్రసాదించినదిగా చెప్పుకుంటున్నాడు. వాళ్ళయితే వారి ప్రార్థనలు దేవుని శక్తిని అనుభవించడానికి అప్పుడప్పుడు సహాయం చేసింది అని వివరించుచున్నారు.

పౌలు ప్రార్థనను గురించిన కథను మరలా కొనసాగిస్తూ కొన్ని కొన్ని సందర్భాలను మనకు గుర్తుచేస్తున్నాడు, అతనలా చెప్పనట్లయితే అసలు మనకు కొన్ని విషయాలు తెలిసివుండేవి కావు. తన క్రైస్తవ జీవితం ఏదో ఆ శిఖరాగ్ర అనుభవాలతోనే ముడి పడి లేదు, అతను మరి హెచ్చి పోకుండవుండడానికి, "నేను అత్యధికముగా హెచ్చి పోకుండు నిమిత్తము నా శరీరంలో ఒక ముల్లు" దేవుడు ఉంచియున్నాడంటున్నాడు పౌలు (12:7). ఈ లోక బాధలకు విభిన్నంగావున్న పరదైసులోని ఆనందానుభూతులు చూపించడానికే దేవుడు పౌలుకు ఆ అనుభవమిచ్చాడు. అలాంటి ఆనందానుభూతులు పొందడానికి "ఎత్తబడిన" వాడు బాధతో కృంగి పోయాడు. బాధ ఆనందానుభూతులను తులతూచింది. అనేకులు అనేక కారణాలు చెబుతారు గాని అసలు "శరీరంలో ఈ ముల్లు" ఏంటో అనే విషయం పూర్తిగా తెలియదు. కొంచెం చూచాయగా గ్రహించగల్గిన విషయాలేమంటే, కొంత నోటిమాంద్యం ఉన్నదని (పోల్చు 10:10) లేదా కళ్ళ జబ్బువుందని (పోల్చు గలతీయులకు 4:15). ఆది సంఘంలో, అతనికి మూర్ఛరోగమున్నదని కొందరనుకునేవారు. ఇలాంటి వూహాలంతా కేవలం వ్యర్థం. ఈ "శరీరంలో ముల్లు" అనేది మానసిక శరీరిక బాధ అని చెప్పవచ్చు. ఇక్కడ "నలుగ గొట్టుటకు" అనబడిన మాట RSV - harass అన్న మాటకు అర్థం "పిడికిలితో కొట్టుట" అని వస్తుంది. ఒక వస్తువుని వేడిచేయడానికి అన్న అర్థంలో సామాన్యంగ వాడబడుతుంది (పోల్చు 1 పేతురు 2:20). పౌలు తన దేహంలో అనుభవించిన శిక్షలో హింసలు అనారోగ్యం యివన్నిటికి ఈ ముల్లు కారణం అయివుండవచ్చు. దీన్నంతటిని బట్టి చూస్తే "శరీరంలోని ఈ ముల్లు" పౌలు యొక్క శరీరిక బలహీనతకు, మరియు అనేకులు "ఈ ముల్లును" ఆసరాగా తీసుకొని పౌలును తక్కువ చూపు చూశారనవచ్చు. పౌలుకున్న గొప్ప అనుభవాలకు అతను "ఉప్పొంగి పోతాదేమోనన్న" భయంతోను, మేము "శ్రేష్ఠులైన అపొస్తలులము" అంటూ వగైరాలు పలుక్కొంటూ వాళ్ళు చేసిన తప్పులు కూడ ఒకవేళ చేస్తాడేమో (10:12) నన్నందుకే ఈ ముల్లు అతనిలో ఒక దైవిక ప్రతినిధిగా నిలిచి యున్నదేమో. ఈ శరీరిక దౌర్భల్యం అతని బలహీనత అతడు గుర్తెరిగి అణగియుంటూ కేవలం దేవుని కృప మీదా ఆధారపడడానికేనని చెప్పవచ్చు.

పౌలు తన ప్రార్థనా పటిమవల్ల ఆత్మీయ శక్తిని పొంది ఈ బాధలనుండి విజయంలో బైటపడిన సందర్భాలను గ్రహించాలని మనం ఎదురు చూచి యిష్టపడియుండవచ్చు. ఈ సందర్భంలో పౌలు సాధించిన ఆత్మీయ విజయాన్ని మరలా ఒకదాన్ని ప్రస్తావించాలని మనం

కోరుకొనుచున్నామా. ఇతరులు తమతమ ప్రార్ధనా జీవితాల ద్వారా ఆటంకాలను ఎలా ఎదుర్కొన్నారో అన్న వివరణలను, వారివారి కథనం చెప్పారు. కాని మనకు ఆశ్చర్యం కలిగించే విషయమేమంటే, పౌలు 12:7, 8లోయిలాంటి కథలేమి చెప్పడం లేదు. పాఠకులు గనుక పౌలువద్దనుండి క్రొత్త క్రొత్త చిట్కాలు, అంతా దగ్గర త్రోవలు ఏదేదో విషయాలను అతడు చెప్పాలని వువ్విళ్ళూరి నిరుత్సాహానికి గురైనారు. "అది నా యొద్దనుండి తొలగిపోవలెనని దాని విషయమై ముమ్మారు ప్రభువును వేడుకొంటిని" (12:8). మొదటి ప్రార్ధనకు జవాబు రాలేదు రెండవ ప్రార్ధనకూ జవాబు రాలేదు. "ముమ్మారు" అనేది ఏదో ఒకే చిటికెలో ఉపాయమంత్రంగా జవాబు రానప్పుడు ఎలాంటి బలమైన ప్రార్ధనకు సూచనగా వుందో (పోల్చు మార్కు 14:32-39) సూచిస్తుంది.

ఈ "శరీరంలో ముల్లు"ను గూర్చి తన విన్నపాల్లో పౌలు విఫలమయ్యాడు. దానికి అతనికి వచ్చిన జవాబంతా "నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది" (12:9). కాబట్టి ఈ రుగ్మతలకు గురైన తన శరీరంతో తన పరిచర్యను కొనసాగించడానికి పురమాయించ బడినాడు అంతే. బహుశా పౌలు అనేకసార్లు అనుకొనియుండవచ్చు, ఒకవేళ నా ఆరోగ్యం కుదుటపడినట్లయితే యింకా గొప్ప సేవ చేయగలనేమో అనుకొని ఎంతోమందిని తన శక్తి సామర్థ్యాలలోని ప్రతిభను కనబరచుకొనుచు శక్తిని ప్రదర్శించియుండేవాడు! చివరకు పౌలు తన ప్రార్ధనలను దేవుని శక్తికి "రుజువుగా" చూపలేదు.

పౌలు యొక్క అనారోగ్య స్థితికి మరొక సందర్భం మనం చూచినట్లయితే గలతీయులకు 4:13 యిలా అంటున్నాడు, "మొదటిసారి శరీరదౌర్బల్యము కలిగినను నేను సువార్త మీకు ప్రకటించితినని మీరెరుగుదురు" అంటున్నాడు. పౌలు యొక్క మొదటి మిషనెరీ ప్రయాణ ంలో అతడెలాంటి పరిస్థితుల్లో ఉన్నాడో మనకు తెలియదు గాని అతనే గనుక తన అనారోగ్య పరిస్థితులను సైతం లెక్క చేయక సువార్త ప్రకటించినట్లయితే గలతీయులు ఎప్పటికీ సువార్త వినియుండక పోయేవారు. దేవుడే అతనినొక ఉద్దేశపూర్వకంగా వాడుకున్నాడు కాబట్టి ఈ శరీర దౌర్బల్యం సువార్త ప్రకటించుటలో అతనికి ఆటంకకరంగా లేదు. అది అతని కార్యనిర్వాహణక్రమాన్ని మార్చుచూ అతని ప్రణాళికను మార్చుకోడానికి దారి చూపించింది.

తన "శరీరంలో ముల్లు" ఉన్న సందర్భంలో సైతం పౌలు సహింపు అనే పాఠాన్ని నేర్చుకోగల్గినాడు. మన క్రైస్తవ అనుభవానికి "ఋజువు" ఎప్పుడే మనం శిఖరాగ్ర ఆత్మీయ అనుభవం పొందినప్పుడో లేక మన ప్రార్ధనలు ఫలించినప్పుడో కాదు. ఒక వేళ అలా జరిగితే మనం ఇది సాధించామంటూ అతిశయపడడం జరుగుతుంది. ఒక అసలైన క్రైస్తవుడు తాను తనపై ఆధారపడడం లేదుగాని కేవలం దేవుని కృపపై ఆధారపడి యున్నానని మాత్రమే ఆలోచిస్తాడు. "నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది" అన్న విషయంపై ఆధారపడతాడు, పౌలును దేవుడు వాడుకొన్నది అతడు అనారోగ్యవంతుడని కాదుగాని అతడు బలహీనుడైనందువల్ల.

మెడిటేరియన్ ప్రపంచంలో (మధ్యధారా లోకంలో) సంఘం ఉనికి కలిగి యున్నదంటే అది కేవలం దేవుని శక్తివల్లనే. ఈ సంఘాలు, ఎవరిద్వారా స్థాపించబడినాయంటే ఒక అనామకుడు, ఒక అనారోగ్య వంతుడు. ప్రజల్లో దేనికి కొరగాడని లోకం దుమ్మెత్తిపోసినవాడు, ప్రతి ఒక్కడు విమర్శించి ఎగతాళి చేయబడినవాడైన పౌలు అనబడిన వ్యక్తివల్లనే. అతనికి తోడుగావున్న దేవుని శక్తివల్లనే. దీనికి తార్కాణమేమంటే, మనిషి యొక్క బలహీనతలో దేవుని

శక్తి సన్నిధి పరిపూర్ణమైయున్నది కాబట్టి, ఈ సంఘ స్థాపకులు ఎవరైనా సరే దానికి కారణం వాళ్ళ శక్తి సామర్థ్యాలు అని "ఋజువులు" చూపించుకోగల్గినట్లయితే యిక దేవుని శక్తికి ఎలాంటి విలువలేకుండ పోయేది. చివరికి, మానవుని శక్తి లోకంలో పనిచేస్తుందని వారు తీర్మానించియుండేవారు.

ఈ సందర్భంలో పౌలు తన అనుభవాన్ని రెండు విధాలుగా తెలియజేస్తున్నాడు. ఒక సందర్భంలో ఎక్కడా లేని అంతులేని ఆత్మీయ శక్తి సామర్థ్యాల గురించి, మరో సందర్భంలో ఒకే ఆత్మీయ నాయకుని "విభ్రాంతి పరచు అపజయాల" గురించి. పౌలు కేవలం తన బలహీనతలయందు తప్ప మరిదేనిని బట్టి అతిశయించుట లేదు గనుక ఈ రెండవది పౌలు యొక్క యథార్థతకు "రుజువుగా" ఉంది. కాబట్టి, ఇక్కడ 12:5లో అట్టి "మనుష్యుని" గూర్చి అతిశయింతును, నా విషయమైతేనో నా బలహీనతయందేగాక వేరు విధముగా అతిశయింపను అంటున్నాడు. ఈ విషయమే మరలా 12:9లో అంటున్నాడు, "... కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతయందే బహు సంతోషముగా అతిశయపడుదును."

## బలహీనత మరియు శక్తి (12:10-12)

శక్తి బలహీనతలు అనేవాటిపట్ల పౌలుకున్న అవగాహన సామాన్యమైన మానవ అవగాహనకు విభిన్నంగావుంటుంది. "నేను బలహీనుడనైనప్పుడే బలవంతుడను" ఇది మన నాగరికత విధానం. మనం కొన్ని కొన్ని పుస్తకాలను చదివేతప్పుడు అవి మనం శక్తిమంతులంగావున్నాము అనుకొనేది యెలా అనేటటువంటి అంశపై వేలాడబడి యుండుట గమనిస్తున్నాం. మన స్వయం సిద్ధమైన లక్షణాలు మన క్రైస్తవ్యాన్ని ప్రభావితం చేయగల్గితే మన పరిచర్యను అదే ఫందాలో గ్రహించగలం. ఒక విజయవంతమైన పరిచారకుడు లేదా ప్రభావితమైన ఒక సంఘం మనకు కనిపించిందంటే మనం దానినుండి శక్తివంతమైన ప్రభావవంతమైన చిహ్నాలనే వెదుకుతాం. మనం సంఘ పరిచారకులను కూడ అదేవిధంగా ప్రోత్సహిస్తాం. ఏ ఘనమైన పరిచర్య కూడ శక్తి సామర్థ్యాలు లేకుండ పైకిరాదు అని మనం కూడ అనుకుంటాం. ఒక గొప్ప భవనం, ఆధునిక పరికరాలు, సామాగ్రి, మంచి పలుకుబడిగల పెద్దలు, పరిచారకులు, ఇక సభ్యులైతే పేరు ప్రతిష్ఠతలుగల వ్యక్తులైవుండాలి అని వూహిస్తాం. సరే మంచి వసతులు, మంచి తలాంతులు గల వ్యక్తులు కావలసిందే. ఒకవేళ గనుక మనం దేవుని శక్తికంటె ముందుగా మన శక్తి కావాలి అని ఆలోచించినట్లయితే మోసపోయినట్టే.

ప్రస్తుతం లోకమున్న పరిస్థితుల్లో గనుకైతే యిక క్రీస్తు ఆయన శిష్యులు శక్తిలేనివారి క్రింద జమకట్టబడతారు. సిలువ మానవుని యొక్క బలహీనతకు చిహ్నంగావుంటుంది. కాని సిలువయొద్ద ఆయన చూపిన బలహీనత ఆయన యొక్క పునరుత్థానానికి బలాన్ని శక్తిని ప్రోదిచేసింది. పౌలేమంటున్నాడంటే, "బలహీనతనుబట్టి ఆయన సిలువ వేయబడెను గాని, దేవుని శక్తినిబట్టి జీవించుచున్నాడు" (13:4). ఆయన బలహీనతలో దేవుని శక్తి ఆయనకు లభించింది. ఒక గొప్ప శిష్యరికం అనుభవంలా శక్తికి బలహీనత ఆధారమని మనం గ్రహిస్తాం. పౌలు తన "శరీరంలోని ముల్లు" వల్ల తన బలహీనతలో దేవుని శక్తి తనకు పరిపూర్ణమైయిందిగా అనుభవించాడు (12:9). అతను సంతృప్తి చెందినది అందుకే. "నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన

బలహీనతలలోను నిందలలోను ఇబ్బందులలోను హింసలలోను ఉపద్రవములలోను నేను సంతోషించుచున్నాను" (2 కొరింథీయులకు 12:10).

విజయవంతమైన పరిచర్యకు చిహ్నమేది? ఎక్కడ సిలువ మరియు పునరుత్థాన అద్భుతాలు ఎల్లప్పుడూ చెప్పబడుతుందో అక్కడ విజయవంతమైన పరిచర్యను చూడగలం. ఎప్పుడైతే మన బలహీనతలో దేవుడు శక్తివంతంగా పని చేయడానికి ఆయనకు విధేయులమయ్యామో అప్పుడే మన పరచర్య విజయవంతమైన పరిచర్యగా ప్రభావితం అవుతుంది. 12:10-13ల్లో పౌలు అతిశయించడం ముఖ్యంగా తన బలహీనతలో అతిశయించడం తరుచుగా అతిశయించడం విమర్శలకు తావిచ్చింది (11:30; 12:5, 9; పోల్చు 13:4). అతని విమర్శకులు అతనిలోని "నిజమైన అపొస్తలుల" కొరకు తప్పుడు మార్గంగుండా నిజమైన అపొస్తలుని చిహ్నం కోసం వెదికారు, వృథా ప్రయాసే (12:12).

## ముగింపు

బహుశా మనం కూడ పౌలుయొక్క విమర్శకుల్లాగ నిజమైన క్రైస్తవ్యానికి తప్పుడు చిహ్నలకే నాందిని వెదుకుచున్నామేమో? శిఖరాగ్ర అనుభవాలు నిజంగా ఎంతో ఆశ్చర్యంగా ఆకట్టుకునేవిగా ఉంటాయి. బైటవాళ్ళకి బహు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అవి పౌలుకు వలె మరపురాని మధురానుభూతులు కలిగిస్తాయి. ఏదైనా సరే నిజమైన సంఘం అనబడేది, "ఈ లోకంనుండి వచ్చినదిగా" మాత్రం ఉండదు. బాధలు, శ్రమలు, ఇబ్బందులు ఉన్న పరిస్థితులలో వాటన్నిటిని సహించుకొంటు జీవించడానికి అంగీకరించడమే సంఘ నమ్మకత్వానికి ఆఖరి పరీక్ష. శరీర అనారోగ్యం, శరీరిక ఒత్తిడిలు, అశాంతి యన్నింటికి తట్టుకోగల్గడమే. ఇవే మరి ఎక్కువగా "ఈ లోకంలోవున్నాయి."